TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 215 | ఆదివారం 24 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

# మహారాష్ట్రలో మహాయుతి హవా

**తెలుగు న్యూస్ టైమ్స్: మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్నాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి హవా కొనసాగిస్తోంది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ (145) దాటేసి భారీ మెజార్టీతో విజయం దిశగా దూసుకెళ్తోంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోతోంది. అటు ఝార్ఖండ్‌లోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శిస్తోంది. ప్రస్తుతం ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ (41) దాటింది.**



మధ్యాహ్నం 2 గంటల సమయానికి మహారాష్ట్రలో మహాయుతి కూటమి 71 స్థానాల్లో గెలిచింది. 152 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 17 స్థానాల్లో గెలిచి, 39 స్థానాల్లో ముందంజలో ఉంది. ఇతరులు 9 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి జేఎంఎం కూటమి 15 స్థానాల్లో గెలిచి 41 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. బీజేపీ కూటమి ఏడు స్థానాల్లో గెలిచి, 17 స్థానాల్లో ముందంజలో ఉంది.

మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ విజయం దిశగా దూసుకెళ్తున్న మహాకూటమిలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారనే చర్చ మొదల్కెంది. ఈ రేసులో మాజీ సీఎం దేవేందర్ ఫడ్నవీస్ మొదటి ప్లేస్‌లో ఉన్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో అనుకోని ఫలితాలు సాధించలేని స్థితి నుంచి ఆరు నెలల వ్యవధిలోనే అద్భుతమైన రిజల్ట్స్‌కు ఆయనే కారణంగా అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో వైఫల్యాన్ని పక్కన పెడితే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి అద్భుతం చేసింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల రావడం మొదల్కెంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి మూడు గంటల్లో మహాయుతికి భారీ విజయం ఖాయమనే రీతిలో ఫలితాలు వస్తున్నాయి. ఎన్నికలకు ముందు మహాయుతి ప్రభుత్వం అమలు చేసిన లడ్కీ బహిన్ యోజన గేమ్ ఛేంజర్‌గా మారిందని ఫలితాలను బట్టి తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అయితే, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సరైన అభ్యర్థుల ఎంపిక, గ్రౌండ్ లెవెల్లో శ్రేణుల కృషి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మద్దతు కారణంగా బిజెపి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఏక్‌నాథ్ షిండేతో కలిసి రాష్ట్రంలో మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో దేవేంద్ర ఫడ్నవీస్ ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ షిండే నియమితులయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ వంద సీట్ల మార్కు దాటడంతో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పదవి ఖాయమనే వాదన బలంగా వినిపిస్తోంది. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. అయితే ఇప్పుడు ఎన్నికల్లో మహాకూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి స్థానంలో బీజేపీ నేతను కూర్చోబెట్టే అవకాశం ఎక్కువగా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేవేంద్ర ఫడ్నవీస్ ఢిల్లీ వెళ్లనున్నారనే చర్చ సాగింది. లోక్‌సభ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విఫలమైతే, దేవేంద్ర ఫడ్నవీస్ ఇమేజ్‌కి భారీ దెబ్బ తగిలి ఉండేది. అయితే, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంతో దేవేంద్ర ఫడ్నవీస్ నాయకత్వం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి తిరుగులేని విజయం సాధించింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు సన్నద్ధమవుతోంది. ఆదివారం మహాయుతి శాసనసభా పక్షం సమావేశం కానుంది. ఆ సమావేశంలో శాసనసభా పక్ష నేతలను ఎన్నుకుంటారు. అనంతర ఆయనతో నవంబర్ 26వ తేదీన ప్రమాణం చేయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అంటే మంగళవారం నాడు మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం కొలువదీరబోతోంది.

## ప్రియాంక.. విజయఢంకా



**ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని కైవసం చేసుకున్నారు. తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగిన విషయం విదితమే.

## కాంగ్రెస్ మరోసారి నవ్వులపాలైంది



**హైదరాబాద్:** దేశ ప్రజల ముందు కాంగ్రెస్ మరోసారి నవ్వుల పాలైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ప్రజలు భాజపాకు చక్కటి మెజార్టీ కట్టబెట్టారన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాహుల్‌గాంధీ మహారాష్ట్రలో విద్వేష ప్రచారం చేశారు. కులం, మతం పేరుతో ప్రజలను విడగొట్టాలని చూశారు. కానీ, ఇండియా కూటమికి మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఈ విజయంతో భాజపా మహారాష్ట్రలో హ్యాట్రిక్ కొట్టింది. గత ఎన్నికల్లో ప్రజా తీర్పును ఉద్ధవ్ ఠాక్రే వంచించారు. అనేక రాష్ట్రాల్లో రెండోసారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ 3 రాష్ట్రాలకే పరిమితమైంది" అని అన్నారు.

## ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..


**గార్లదిన్నె:** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో.. నలుగురు ప్రాణాలు కోల్పోగా 8 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా.. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మరో ఇద్దరు చనిపోయారు.

## 2029లోనే ఎన్నికలు!



**అమరావతి :** జమిలి ఎన్నికలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక కామెంట్స్ చేశారు. గతంలో జమిలికి సిద్ధమని ప్రకటించిన ఆయనే.. ఇప్పుడు ముందస్తు రావని చెప్పడం గమనార్హం. మరోవైపు 2027లోనే జమిలి ఎన్నికలు వస్తాయని వైసీపీ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. ఆ మేరకు సన్నద్ధమూ అవుతోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెడతారనే ప్రచారం జరుగుతోంది. మహారాష్ట్ర ఫలితాల ఆధారంగా జమిలి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేది ఆధారపడి ఉంటాయి. ఇదే సమయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమిలి ఎన్నికలపై చేసిన కామెంట్లు సంచలనంగా మారాయి. పార్లమెంట్, అసెంబ్లీలకు కేంద్రం జమిలి ఎన్నికలు పెట్టినా.. అవి షెడ్యూల్ ప్రకారం 2029లోనే వస్తాయని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుగా రావని చంద్రబాబు చెప్పడం వెనుక.. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ధైర్యం చెప్పే ఉద్దేశం కనిపిస్తోంది. ముందస్తు ఎన్నికలు వస్తాయనే ప్రచారం కూటమి నేతల్ని భయపెడుతోంది. దీంతో దొరికినకాడికి దోచుకోవాలని విచ్చలివిడిగా దోపిడీకి పాల్పడుతున్నారు. అందుకే ఐదేళ్లు అధికారంలో ఉంటామనే భరోసా కల్పించడానికి చంద్రబాబు ముందస్తు ఎన్నికలు రావని చెబుతున్నారు. పార్లమెంట్‌లో జమిలి బిల్లు ప్రవేశ పెట్టడం, అనంతరం ఎన్నికలకు వెళ్లాలా? వద్దా? అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చంద్రబాబు వ్యతిరేకించే పరిస్థితి లేదు. అయితే తమ పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణుల్లో ఐదేళ్ల అధికారంపై భరోసా నింపడానికి చంద్రబాబు అలా మాట్లాడక తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## వైసీపీకి మరో ఎమ్మెల్సీ గుడ్‌బై



**అమరావతి :** వైసీపీకి మరో నేత గుడ్‌బై చెప్పారు. కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి ఛైర్మన్ మోసేనురాజుకు పంపించారు. వెంకటరమణ గతంలో టీడీపీలో ఉండేవారు. గత సార్వత్రిక ఎన్నికలకు కొద్దిరోజుల ముందు వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో పార్టీకి, పదవికి రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఆ నినాదమే.. మహామంత్రంగా మారింది



**ఢిల్లీ:** మహారాష్ట్రలో 'మహాయుతి' అఖండ విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ప్రసంగించారు. మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన, నిజమైన సామాజిక న్యాయమే గెలిచాయని.. అబద్ధాలు, మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్ చేసిందన్న ప్రధాని మోదీ.. గత 50 ఏళ్లలో ఏ పార్టీ గానీ, ఎన్నికల ముందు ఏర్పాటైన కూటమిగానీ ఇంతటి ఘన విజయం సాధించలేదన్నారు. వరుసగా మూడుసార్లు భాజపాకు అధికారం అందించిన ఆరో రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హరియాణా ఎన్నికల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. 'ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం (ఏక్ హై తో సేఫ్ హై..)' అనే నినాదమే ఇప్పుడు దేశానికి మహా మంత్రంగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాల్‌గా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపజేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన, ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమస్థానం ఇచ్చేవారితోనే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చేవారితో ఓటర్లు ఉండరని వ్యాఖ్యానించారు. దేశ ప్రజల ఆకాంక్షలను 'ఇండియా' కూటమి అర్థం చేసుకోలేకపోయిందని తెలిపారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం మాత్రమే ప్రజలకు ఆమోదయోగ్యమైనదని.. ప్రపంచంలోని ఏ శక్తీ ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీగా మారిపోయిందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం దానికి కష్టతరంగా మారిందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డే ఓ ఉదాహరణ అని విమర్శించారు.


# మహారాష్ట్రలో ఇలాంటి ఫలితాలను ఊహించలేదు

**ఢిల్లీ:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహా వికాస్ అఘాడీకు గట్టి ఎదురుదెబ్బ తగలడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. మహాయుతి కూటమి 230కి పైగా స్థానాల్లో అఖండ విజయం సాధించడంతో ఇలాంటి ఫలితాలను తాము ఊహించలేదన్నారు. ఈ పరిణామాన్ని లోతుగా పరిశీలించేందుకు, అసలు కారణాలేంటో తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావజాలానికి తామే నిజమైన ప్రతినిధులమని, తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ఝార్ఖండ్ ప్రజలు మాత్రం తమ హక్కులు, నీరు, అటవీ, భూ సమస్యలకు ప్రాధాన్యమిచ్చారని ఖర్గే పేర్కొన్నారు. అందువల్లే విభజనవాద, నకిలీ రాజకీయాలను తిరస్కరించారన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతామని, ప్రజల గొంతుకను వినిపిస్తామన్నారు. ఝార్ఖండ్‌లో జవాబుదారీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ఇది ప్రజాస్వామ్యం, లౌకికవాదం విజయం: స్టాలిన్**

ఝార్ఖండ్‌లో విజయం సాధించిన హేమంత్



సొరెన్, ఇండియా కూటమికి తమిళనాడు సీఎం స్టాలిన్ అభినందనలు తెలిపారు. అధికార దుర్వినియోగంతో కూడిన ప్రతీకార రాజకీయాలు, గత ఐదేళ్లలో భాజపా అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ.. ధైర్యంగా, దృఢ సంకల్పంతో ఎదురొడ్డి నిలబడిన హేమంత్ విజయం సాధించారని ప్రశంసించారు. అన్ని పార్టీలను కలుపుకొని తీసుకెళ్లే ఆయన నాయకత్వంపై ఝార?ండ్ ప్రజలు తమ విశ్వాసాన్ని ఈ ఎన్నికల్లో వ్యక్తపరిచారన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి ఇదో గొప్ప విజయమని అభివర్ణించారు.

# అత్యంత ప్రమాదకరమైన అవినీతి క్రీడ ఇది

**ఢిల్లీ:** దేశంలో జరుగుతున్న అత్యంత ప్రమాదకరమైన అవినీతి క్రీడను అర్థం చేసుకోవాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'అదానీ, మోదీ ఒకరినొకరు రక్షించుకుంటున్నారు. దీనికి మూల్యం చెల్లిస్తోంది ఎవరు? సగటు భారతీయ పౌరులే'నంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో శుక్రవారం రాహుల్ పేర్కొన్నారు. అవినీతి, లంచాల కేసులో వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తదితరులపై అమెరికాలో అరెస్టు వారెంటు జారీ అయ్యిందని వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారులకు లంచాలిచ్చి అధిక ధరలకు ప్రభుత్వాలు విద్యుత్తును కొనుగోలు చేసేలా అదానీ ఒప్పందం కుదుర్చుకుంటే పెరిగిన కరెంటు బిల్లుల భారాన్ని ప్రజలే మోయాల్సి వస్తుందన్నారు. అదానీ కుంభకోణాలు బయటపడి ఆ గ్రూప్ కంపెనీల షేర్లు పడిపోయినప్పుడూ నష్టపోయేది సగటు ఇన్వెస్టర్లేనని తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపా పాలనలో అదానీ గ్రూప్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ వివిధ రంగాల్లో గుత్తాధిపత్యాన్ని సాధిస్తోందని రాహుల్ విమర్శించారు. అమెరికాలో కేసుల నేపథ్యంలో గౌతమ్ అదానీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం అదానీని రక్షిస్తోందని ఆక్షేపించారు. పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అదానీని అరెస్టు చేయాలన్న రాహుల్ గాంధీ డిమాండ్‌ను ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ గట్టిగా సమర్థించారు.

# ప్రచారకర్త నుంచి పార్లమెంట్ వరకు..

**ఢిల్లీ : "ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం నాకేం కొత్త కాదు. 30 ఏళ్లుగా నేను గృహిణిని.. పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతల విషయంలో ఏ మాత్రం వెనుకడగని వేయని నేను.. ఇప్పుడు మీ సమస్యలపైనా అలాగే పోరాడుతా. నేనో ఫైటర్..! మీ తరఫున బలమైన గొంతుకనవుతా.." కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఎన్నికల ప్రచారంలో చెప్పిన ఈ మాటలే వయనాడ్ ప్రజలను ఆకట్టుకున్నాయి. అందుకే వారు ఆమెను అక్కున చేర్చుకున్నారు. ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీ కట్టబెట్టి పార్లమెంట్‌కు పంపిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం గాంధీ-నెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక.. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు. నానమ్మ ఇందిరా గాంధీ పోలికలతో... నేత చీరల్లో ప్రచారకర్తగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం.. ఎంపీ వరకు ఎలా సాగిందంటే..?**



**చెప్పింది ఒక్క మాటే అయినా..** అది.. 1998 జనవరి 26. తల్లి సోనియా గాంధీతో కలిసి తమిళనాడులోని ఓ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ప్రియాంక. ఆ సభలో ఆమె 'ఎల్లారుం కాంగ్రెసిక్కు ఓట్ పొడుంగల్ (అందరూ కాంగ్రెస్‌కు ఓటెయ్యండి)' అంటూ తమిళంలో చెప్పారు. ఓ రాజకీయ సభలో వేదికపై మాట్లాడటం ఆమెకు అదే తొలిసారి. ఆమె మాట్లాడింది ఒకే ఒక్క వాక్యమైనా.. నాటి ప్రచారంలో సోనియా కంటే ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించారు ప్రియాంక. అప్పటికి రాజకీయాల్లోకి అడుగుపెట్టకపోయినా తల్లి సోనియాకు అడుగడుగునా అండగా ఉంటూ వచ్చారు. ఆమెకు అడ్వైజర్‌గా ఉంటూ తల్లికి రాజకీయ ప్రసంగాల్లో సాయం చేశారు.

**రాజకీయ ప్రయాణం మొదలైందిలా..** సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం 2004లో ప్రియాంక తొలిసారి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. క్రియాశీల రాజకీయాల్లో ఉండకపోయినా.. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తల్లి సోనియా, సోదరుడు రాహుల్ గాంధీ తరఫున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ వెలుపలా కొన్ని చోట్ల ర్యాలీల్లో కన్పించారు. అయితే, ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టింది మాత్రం 2019లోనే..! ఆ ఏడాది జనవరిలో ఆమె ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగానికి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది మొత్తం యూపీకి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్నారు.

**పార్టీ అధ్యక్ష పీఠాన్ని కాదని.. ఏ**

2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ పార్టీ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ వైదొలిగారు. ఆ సమయంలో ప్రియాంక ఆ బాధ్యతలు చేపట్టాలని కాంగ్రెస్‌లో డిమాండ్లు వినిపించాయి. సీనియర్ నేతలు కూడా ఒక దశలో ఆమె వైపు మొగ్గుచూపారు. కానీ, ప్రియాంక దాన్ని సున్నితంగా తిరస్కరించారు. ఆ తర్వాత 2022లో యూపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలను భుజానెత్తుకున్నారు. రాష్ట్రమంతటా తిరిగి ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయినప్పటికీ.. ప్రియాంక ప్రచారం మాత్రం మెప్పించింది.

**ఆ విజయంతో దేశం దృష్టిని ఆకర్షించి..** యూపీలో కాంగ్రెస్ ఓటమి తర్వాత 2022 చివర్లో జరిగిన హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలతో ప్రియాంక యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. ఆ ఎన్నికల్లో తెరవెనుక ఆమె అన్నీ తానై పార్టీని నడిపించి విజయాన్నిందించారు. అప్పటి నుంచి పార్టీలో కీలక ప్రచారకర్తగా మారిపోయారు. ఆ తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారాల్లోనూ చురుగ్గా పాల్గొని పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తల్లి సోనియా ప్రత్యక్ష ఎన్నికల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక ప్రత్యక్ష ఎన్నికల అరంగేట్రం చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. అనూహ్యంగా అక్కడి నుంచి రాహుల్ బరిలోకి దిగారు. లోక్‌సభ ఎన్నికల్లో విస్తృత ప్రచారం కోసమే అప్పట్లో ఆమె పోటీకి దూరంగా ఉన్నారు.

సమర్థ ప్రచారకర్త కోసం కాంగ్రెస్ కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న తరుణంలో.. 2024 ఎన్నికల నాటికి మోదీకి దీటుగా సమాధానమివ్వగల బలమైన నేతగా ప్రియాంక మారారు. వ్యూహకర్తగా, మాటల మాంత్రికురాలిగా, జనాకర్షక నాయకురాలిగా ఎదిగారు. కాంగ్రెస్ వస్తే మన బంగారం, మంగళసూత్రాలను లాక్కుంటుందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టారు. తన తల్లి సోనియా గాంధీ దేశం కోసం తన మంగళ సూత్రాన్ని త్యాగం చేశారని స్పష్టం చేశారు.

**అన్న రికార్డ్‌ను దాటి..**
**అఖండ మెజార్టీతో అరంగేట్రం..**

ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి విజయం సాధించిన రాహుల్.. ఆ తర్వాత వయనాడ్ వదులుకున్నారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమవగా.. ప్రియాంక గాంధీ పోటీ చేశారు. ప్రచారంలో తన మార్క్‌తో దూసుకెళ్లారు. 'ఆమె స్థానికేతరురాలు' అంటూ ప్రత్యర్థులు చేసిన విమర్శలకు.. 'ప్రజలు గెంటేసే వరకు వెళ్లిపోను' అంటూ ఘాటుగా బదులిచ్చారు. మహిళ, యువత సమస్యలను ప్రధానంగా ఎత్తిచూపుతూ ఓటర్ల దృష్టిని ఆకర్షించారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక (4లక్షల ఓట్ల పైచిలుకు) దాటేశారు.

**నానమ్మ ఇందిరలాగే..** 'నా తల్లిలాగే నా కుమార్తె కూడా దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి' అని ఆమె తండ్రి, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ప్రియాంక చిన్నతనంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ మాటలను నిజం చేస్తూ ఆహార్యంలోనూ, ఆచరణలోనూ ప్రియాంక ఎక్కువగా తన నానమ్మ ఇందిరా గాంధీలా ఉండటానికే ఇష్టపడతారు. పోలికలూ, ఆహార్యంతోపాటు వాగ్ధాటిలోనూ ఆమె ఇందిరమ్మ వారసురాలే అని నిరూపించుకున్నారు.



# డీఎంకే ప్రభుత్వంతో భాగస్వామ్యానికి తావులేదు

**అన్నానగర్ న్యూస్:** డిండిగల్ జిల్లా అత్తూరు యూనియన్ పిల్లియార్నట్టం గ్రామంలో జరిగిన గ్రామసభ సమావేశానికి మంత్రి ఐ.పెరియస్వామి ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛ కార్యకర్తలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు శాలువా కప్పి సన్మానించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నారు. ఇళ్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. తప్పిపోయిన మహిళలకు త్వరలో మహిళా హక్కులు కల్పిస్తామన్నారు. ప్రాజెక్టుల అమలులో భారతదేశంలోని ముఖ్యమంత్రులందరికీ ముఖ్యమంత్రిగా ఎం.కె.స్టాలిన్ పనిచేస్తున్నారు. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యం, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాగా పనిచేస్తున్నారని తెలిపారు.అనంతరం విలేకరులతో




ముఖాముఖిలో మాట్లాడుతూ..డీఎంకే కూటమి నియోజకవర్గ విభజనను కలిగి ఉంది. కానీ పాలనలో విభజన లేదు. తమిళనాడులో శాంతి భద్రతలు బాగానే ఉన్నాయి. కళైంజర్ కలల ఇల్లు ప్రాజెక్టులో ఇళ్లు బాగానే నిర్మిస్తున్నారు. ప్రజల గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అని తెలిపారు.

## మురసోలి మారన్‌కు స్టాలిన్ నివాళి

**విల్లివాకం:** ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సోషల్ మీడియాలో ఇలా తెలిపారు. ఢిల్లీలోని కలగం కు మరియు ప్రపంచ వేదికపై భారతదేశానికి కీర్తిని తెచ్చిన గౌరవనీయ వ్యక్తి మురసొలి మారన్ స్మారక దినం నేడు. తెలివితేటలతో కరుణానిధి పట్ల స్వచ్ఛమైన ప్రేమకు ఉదాహరణగా జీవితాన్ని గడిపిన ఆయన పనిని నేను కృతజ్ఞతతో మెచ్చుకుంటున్నాను.





# కరుణానిధి ప్రజల మనసుల్లో జీవించి ఉన్నారు : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** కరుణానిధి శతజయంతి వేడుకల సందర్భంగా శనివారం ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఇందులో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. తమిళనాడు వ్యాప్తంగా కలైంజర్ 100 క్విజ్ పోటీలు నిర్వహించడం మామూలు విషయం కాదు. దివంగత ముఖ్యమంత్రి కరుణానిధి జయంతిని తమిళ సమాజం ఘనంగా జరుపుకుంటున్నది. తమిళనాడులో కోట్లాది మందికి జీవితాన్ని అందించినందుకు ఆయన ఇంకా బతికే ఉన్నాడు. మాతృభాషపై ఆప్యాయత కురిపించేవారు. తమిళనాడు హక్కులను కాలరాస్తూ మాట్లాడినప్పుడు అసెంబ్లీలో గర్జించేవారు. ఈ విషయంలో రచయితలు కూడా అభివృద్ధి చెందాలి. నిజమైన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లి చేర్చాలి. కరుణానిధి గుర్తింపు పొందిన వ్యక్తి అని పేర్కొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**చెన్నై న్యూస్:** పుళల్ లయన్స్ క్లబ్ హ్యూమానిటీ 324 ఆధ్వర్యంలో శనివారం ఉదయం పుళల్ కావంగరై తీరు నీలకంఠ నగర్ ప్రాంతంలో మొబైల్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సామాజిక సేవకు అంకితమైన ప్రాథమిక లక్ష్యంతో, రక్తదానం అవసరం ఉన్న వారికి తక్షణ సాయం అందించడాన్ని ఉద్దేశంగా నిర్వహించబడింది.

ఈ రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది పైగా యువతీ యువకులు మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ చర్య ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్న రోగులకు అవసరమైన పౌష్టిక రక్తం సమకూరేలా చేయడంలో ఈ శిబిరం కీలక పాత్ర పోషించింది.

ఈ శిబిరం ఏర్పాట్లను లయన్స్ క్లబ్ హ్యూమానిటీ 324 అధ్యక్షుడు కె.ఎం. ప్రకాష్ నేతృత్వంలో నిర్వహించారు. శిబిరం విజయవంతం కావడంలో 324 జి గవర్నర్ ఏటి రవిచంద్రన్, అన్న డీఎంకే నాయకులు ఎం సుందర్ ,ఫౌండర్ లయన్ రవి, లయన్ జి. మురళి, లయన్ ఎస్. రమేష్, లయన్ బి. సుమన్, లయన్ బి. బాలాజీ, లయన్ జీవి. రామకృష్ణ, లయన్ ఎం. చిట్టిబాబు, లయన్ పి. నరసింహారావు మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు కీలకంగా వ్యవహరించారు.

**సామాజిక సేవలో మరో ముందడుగు**

ఈ రక్తదాన శిబిరం ప్రజలలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో స్ఫూర్తిదాయకమైంది. పేదలకు మరియు అత్యవసర రోగులకు రక్తం అందించడానికి సమర్పించబడిన ఈ ప్రయత్నం స్థానికంగా అందరి ప్రశంసలను అందుకుంది. ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో సహకార వాతావరణాన్ని ఏర్పరచడంలో మరియు ప్రజల మధ్య సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి లయన్స్ క్లబ్ సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు.



# ఏఎంఎంకె నిర్వాహకులతో టీటీవి దినకరన్

**గిండి న్యూస్:** 2026లో తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. టి టి వి దినకరన్ నేతృత్వంలోని అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం కూడా ఎన్నికలను ఎదుర్కొనేందుకు సమాయత్తమవుతోంది. దీని తర్వాత చెన్నైలోని అడయార్‌లోని అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టి.టి.వి. దినకరన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, మాజీ మంత్రులు సెంథమిళన్, షణ్ముగవేల్, రంగస్వామి, కార్పొరేషన్



ముఖ్యకార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోముఖి మణియన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో టి.టి.వి. స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ సిద్ధంగా ఉండాలని దినకరన్ కోరారు.

With best compliments from
Rtn, J.S.K. Naidu
Proprietor
9840066772



NATIONAL INDUSTRIAL SECURITY AGENCY
Specialized in security services
The best & Reliable Security Services for
Institutions
Industries
Commercial Offices
Apartments
Bungalows
Hospitals
Banks
Bouncer Ceremonial Functions & Events



JSK SECURITY SERVICES (P) LTD
Specialized in investigation of



Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees
No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15

## సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై ఆలోచిస్తాం!



**అన్నానగర్ న్యూస్:** శివగంగైలో ఎంపీ కార్తీక్ చిదంబరం విలేకరులతో మాట్లాడుతూ..... ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలోకి రావాలి. ప్రభుత్వాన్ని నడిపించడంలో పార్టీ నాయకత్వమే ఆదర్శంగా నిలుస్తుంది అని తిరుమావళవన్ చెబుతున్నాడు. అతని అభిప్రాయం న్యాయమైనది. ఎ.డి.ఎం.కె. ఎంజీఆర్, జయలలిత వంటి గొప్ప నాయకులు నాయకత్వం వహించిన పార్టీ. ప్రస్తుతం అలాంటి వ్యక్తిత్వం లేకపోవడంతో పార్టీ అయోమయంలో పడింది. 1967లో తమిళనాడులో అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ మళ్లీ కామరాజ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు. పార్టీ నిర్మాణంలో ఎదగాలి, బలోపేతం చేయాలి. తొలిదశలో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఆ తర్వాతే ప్రత్యేక ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

## సెంజిలో దుకాణాల బంద్

**గిండి న్యూస్:** సెంజి దిండివనం జాతీయ రహదారిపై నంగ్లికొండన సమీపంలో కొన్ని నెలల క్రితం కొత్త టోల్ బూత్ ప్రారంభించారు.ఇందులో కేంద్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించిన మేరకు టోల్ బూత్ చుట్టూ 20 కిలోమీటర్ల లోపు ప్రజలకు ఉచిత అనుమతులు ఇవ్వాలని, సెంజీ వాణిజ్య మండలి ఆధ్వర్యంలో అన్ని సంఘాలు శనివారం నాడు దుకాణాలు బంద్ చేసి టోల్ దిగ్బంధనం చేశాయి.దీని ప్రకారం సెంజి నగరంలో టీ దుకాణాలు, పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు మినహా అన్ని దుకాణాలు మూతపడ్డాయి.10 గంటలకు వాహనాలతో సెంజి నుంచి ఊరేగింపుగా వెళ్లి టోల్ బూత్ ఎదుట దిగ్బంధం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆ విధంగా సెంజి పట్టణం మరియు టోల్ గేట్ వరకు సెంజి డి.ఎస్.పి. సెంథిల్‌కుమార్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసులు బందోబస్తులో నిమగ్నమైయ్యారు.



తెలుగు న్యూస్ టైమ్స్

ఆదివారం 24 నవంబరు 2024




# ఆకట్టుకున్న 'కిన్నెరసాని' నృత్య నాటిక

**విల్లివాకం న్యూస్:** దుర్గా స్రవంతి సాంస్కృతిక విభాగం, దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా సభ, చెన్నై ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటైన విశ్వనాథ సత్యనారాయణ 'కిన్నెరసాని' నృత్యనాటిక ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. మధుర కళానికేతన్ నృత్య బృందం స్థాపకులు, నాట్య గురువు కళారత్న డాక్టర్ మాధవి మల్లంపల్లి, (సినీ నటుడు చంద్రమోహన్, రచయిత్రి జలంధర కుమార్తె) ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన జరిగింది. దీనికి మైలాపూర్ లోని ఆంధ్ర మహిళా సభ హాలు వేదికయింది. ముందుగా ప్రార్థన గీతాన్ని వసుంధర ఆలపించారు. స్వాగతోపన్యాసం భారతి చేశారు. దామెర్ల సరస్వతి కళాకారులను పరిచయం గావించారు. విశ్వనాథ వారిపై విశేషాలు లావణ్య చదివి వినిపించారు. కిన్నెరసాని కథ పత్రి అనురాధ, పాటలతో మాటల శైలిని ఎస్ పి వసంతలక్ష్మి సభకు తెలియజేశారు. ఈ నృత్య ప్రదర్శనలో కళాకారులు డాక్టర్ మాధవి మల్లంపల్లి తోపాటు, డాక్టర్ భావన నారాయణన్, కుమారి లాస్య కానూరు, నితిన్




గణేష్ కుమారి శ్రీకరీ, అనుష్క, వైష్ణవి, తనుశ్రీ, దీపశిఖ, దియా పాల్గొన్నారు. చివరిగా ఆముక్త మాల్యద వందన సమర్పణ చేశారు.



# ఇది భారతదేశ విజయం

**విల్లివాకం న్యూస్:** మహారాష్ట్రలో బిజెపి విజయాన్ని దేశం మొత్తం విజయంగా మాజీ గవర్నర్, బిజెపి నాయకురాలు తమిళిశై సౌందర రాజన్ తెలిపారు. మహారాష్ట్రలోని మొత్తం 288 నియోజకవర్గాలకు 20న ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ, శివసేన (ప్రధాని ఏక్‌నాథ్ షిండే వైపు), నేషనలిస్ట్ కాంగ్రెస్ (అజిత్ పవార్ వైపు) మహాయుడి కూటమితో పాటు కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వైపు) మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ (శరత్ పవార్ వైపు) మహావికాస్ అకాడి కూటమి రంగంలోకి దిగింది. శనివారం ఎన్నికల్లో పోలైన ఓట్లను లెక్కించగా, బి.జె.పి అధికార మహాయుడి కూటమి మెజారిటీ సీట్ల కంటే ఎక్కువ ఆధిక్యంతో విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ విజయంతో బీజేపీ సంబరాలు చేసుకుంటోంది. దీని గురించి తమిళిశై సౌందర రాజన్ మాట్లాడుతూ ఇచ్చిన



ఇంటర్వ్యూలో.. మరాఠా రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రం.. మరాఠా ప్రజలే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన కొంత శాతం మంది కూడా రాష్ట్రంలో నివసిస్తున్నారని.. అందుకే విజయం సాధించడం చూస్తున్నా. ఇది మొత్తం భారతదేశం యొక్క అభిప్రాయంగా ఉంది."

# దశలవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పిడి

**ఢిల్లీ :** తుంగభద్ర జలాశయం 33 గేట్ల మార్పిడికి కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులు తమ సమ్మతిని తెలియజేశారు. హొసపేటె పరిధి టీబీ డ్యాం ప్రాంతంలో శుక్రవారం తుంగభద్ర మండలి అధ్యక్షుడు ఎస్ఎన్ పాండే అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బోర్డు ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజినీర్ నాగరాజ్, కర్ణాటక ప్రతినిధిగా జలవనరుల శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి కులకర్ణి, కార్యదర్శి ఒ.రామకృష్ణారెడ్డి, మునిరాబాద్ చీఫ్ ఇంజినీర్ హనుమంతప్ప దాసర్, ఎస్ఈలు బసవరాజ్, నీలకంఠరెడ్డి హాజర య్యారు. తెలంగాణ ప్రతినిధి అనిల్‌కుమార్, కేంద్ర జలవనరుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేశారు. వీరు డ్యాం గేట్ల మార్పిడిపై సుదీర్ఘంగా చర్చించారు. నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదికపై చర్చించిన తరార్వత గేట్ల మార్పిడిపై రెండో అభిప్రాయం తీసుకోవడం మంచిదని సభ్యులు అభిప్రాయపడ్డారు. దీనికోసం జాతీయ జలాశయ భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ)కు లేఖ రాయాలని, డిసెంబరులో ఆ సంస్థ నిపుణులను ఆహ్వానించి.. వారి నివేదిక ఆధారంగా కార్యాచరణ సిద్ధం చేయాలని నిర్ణయించారు. కొత్తగేట్లు పాత తరహాలోనే ఉండాలా..? లేదా కొత్త సాంకేతికతతో సిద్ధం చేయాలా అనే అంశంపై తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు. మొత్తం 33 గేట్లనూ దశలవారీగా మార్చడం ఉత్తమమన్న అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. అందుకు కావాల్సిన నిధులను మార్చిలో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల బడ్జెట్లలో ప్రతిపాదించాలని కృష్ణమూర్తి కులకర్ణి పేర్కొన్నారు. తుంగభద్ర జలాశయంలో సుమారు 33 టీఎంసీల మేర పూడిక పేరుకుపోయిందని.. దాన్ని తొలగించడం అసాధ్యమని ఆయన తెలిపారు. దీంతో గంగావతి తాలూకా నవలి వద్ద 33 టీఎంసీల సామర్థ్యం గల సమాంతర జలాశయ నిర్మాణం చేపడుతున్నామని, దానికి మండలి అంగీకారం తెలపాలని కోరారు. ఈ ప్రతిపాదనను తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించారు.

# మూడేళ్లలో అమరావతికి రూపు : సీఎం చంద్రబాబు

**అమరావతి :** మూడేళ్లలో అమరావతికి ఒక రూపు తెస్తామని, ఇందుకోసం రూ.50 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్వర్ణాంధ్ర -2047పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'అమరావతి రాజధానిలో టెండర్లు రద్దు చేసి కొత్తగా పిలిచాం. డిసెంబరు 15 నుంచి పనులు ప్రారంభిస్తున్నాం. ఎమ్మెల్యే క్వార్టర్లు ఆరు నెలల్లో పూర్తి చేస్తాం. ఎమ్మెల్యేలందరికీ ఇక్కడే క్వార్టర్లు ఇస్తున్నాం. అక్కడ సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. అన్ని నివాసాలు, కార్యాలయాలు, రహదారులు, ప్లాట్లు అభివృద్ధి చేసి.. మూడేళ్లలో అమరావతికి ఒక రూపు తెస్తాం' అని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు కోరగా.. పారదర్శకంగా ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు సమాధానమిచ్చారు. పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరులోగా పూర్తి చేసి, జాతికి అంకితం ఇస్తామని సీఎం చెప్పారు. 'ఈ ప్రాజెక్టుకు కేంద్రం 12,157 కోట్లు ఇచ్చింది.

# ఆదివాసీ కోటలో.. హిట్ కొట్టిన సోరెన్ జోడీ





**తెలుగు న్యూస్ టైమ్స్ :** ఆదివాసీ కోటలో ఝార్ఖండ్ ముక్తి మోర్చా మరోసారి జయకేతనం ఎగురవేసింది. ఈడీ కేసులు మొదలు.. అరెస్టులు.. తిరుగుబాట్లు.. ప్రత్యర్థుల వ్యూహాలు.. ఇలా అనేక సవాళ్లను ఎదుర్కొన్న జేఎంఎం.. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ విజయాన్ని సాధించింది. 'బంటీ ఔర్ బబ్లీ'గా పేరొందిన హేమంత్-కల్పనాల జోడీ సూపర్ హిట్ కొట్టింది. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన ఝార?ండ్‌లో.. మరోసారి స్పష్టమైన మెజార్టీ సాధించి సుస్థిర పాలన దిశగా అడుగులు వేసేందుకు సిద్ధమవుతోంది.

**సవాళ్లు ఎదురైనా..** అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందే ఝారండ్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓ భూ వివాదానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ అరెస్టై జైలుకు వెళ్లడం సంచలనం రేపింది. ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించిన భాజపా.. హేమంత్ ప్రభుత్వం అవినీతిమ యమైందని, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతి స్తోందని మండిపడింది. దాని వల్ల గిరిజనులకు చెందాల్సిన వనరు లను వారు దోచుకుంటున్నారని ఆరోపించింది. చంపాయీ సోరెన్‌ను సీఎం నుంచి తప్పించడం గిరిజనులను అవమానపరచ డమేనని ప్రచారం చేసినప్పటికీ ఫలితాలు ఆ పార్టీకి అనుకూలంగా రాలేదు.

**సంక్షేమం, గిరిజనమే..** ప్రధాన భాగస్వామ్య పక్షం (కాంగ్రెస్) ఆశించిన ఫలితాలు ఇవ్వకున్నా.. సంక్షేమ పథకాలు, ఆదివాసీ సెంటిమెంటును నమ్ముకున్న సోరెన్ ప్రభుత్వం అనుకూల ఫలితాలు సాధించింది. హేమంత్ అరెస్టును రాజకీయ ప్రేరేపిత చర్యగా ఆరోపించిన జేఎంఎం.. ఆదివాసీ సెంటిమెంటును తమవైపు తిప్పుకొంది. ముఖ్యమంత్రి మైయా సమ్మాన్ యోజన పేరుతో మహిళలకు నెలకు రూ.వెయ్యి ఇచ్చే పథకాన్ని ప్రధానంగా ప్రచారం చేసిన సోరెన్ సర్కారు.. ఈ మొత్తాన్ని రూ.2500లకు పెంచుతామని హామీ ఇచ్చింది. 'సర్నా'ను ప్రత్యేక మతంగా గుర్తించాలని తీర్మానిస్తూ కేంద్రానికి లేఖ రాయడం కూడా కలిసొచ్చినట్లు తెలుస్తోంది.

**చంపాయీ, సీతా మొండిచేయి..** హేమంత్ అరెస్టు నేపథ్యంలో సీఎం పగ్గాలు చేపట్టిన చంపాయీ.. సోరెన్ బయటకు రాగానే రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తికి లోనైన ఆయన.. భాజపాలో చేరిపోయారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జేఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపాయీకి ఉన్న ప్రజాదరణ ఆ వర్గం ఓట్లను చీలుస్తుందని, అది జేఎంఎం-కాంగ్రెస్ కూటమిపై ప్రభావం చూపిస్తుందని భావించినప్పటికీ ఫలితాలు వేరుగా వచ్చాయి.

**సూపర్ హిట్ జోడీ..** హేమంత్ అరెస్టు నేపథ్యంలో ఆయన సతీమణి కల్పనా సోరెన్ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. అదే సమయంలో గాండేయ్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తూ భాజపాపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ ప్రజల్లోకి చొచ్చుకుపోయారు. అనతి కాలంలోనే రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత హేమంత్, కల్పనాలు కలిసి దాదాపు 200 సభల్లో పాల్గొనడం విశేషం. 'బంటీ ఔర్ బబ్లీ'గా పేరొందిన వీరిద్దరి జోడీ రాష్ట్ర రాజకీయాల్లో ఆకర్షణగా నిలిచింది.

**కాంగ్రెస్ కంగుతిన్నప్పటికీ..! :** మొత్తం 81 స్థానాలకు గాను జేఎంఎం 43 చోట్ల పోటీ చేయగా.. 33 స్థానాల్లో ఆధిక్యం సాధించిం ది. కాంగ్రెస్ 30 చోట్ల పోటీ చేసినప్పటికీ 16 స్థానాలకే పరిమితమైంది. కూటమిలో ఉన్న ఆర్జేడీ, సీపీఐ (ఎంఎల్)లు ఏడు చోట్ల ఆధిక్యంలో ఉన్నాయి. ప్రధాన భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ ఆశిం చిన మేర ఫలితాలు సాధించనప్పటికీ జేఎంఎం మాత్రం మెరుగైన ఫలితాలు సాధించింది.

